## ధాన్యం కొనుగోలులో ఇబ్బంది లేకుండా చర్యలు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి వీర పాండ్యన్

2 లో




సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 28 నవంబర్ 2024
పేజీలు 8


# ఫ్రీ పబ్లిక్ టాయిలెట్స్ కట్టండి బాబోయ్

- ఆటోల చాటున.. బహిరంగ మల, మూత్ర విసర్జనలు
- చెప్పి చెప్పి విసిగిపోయమంటున్న స్థానికులు
- మందుబాబులకు అడ్డగా ఆర్సీఎం చర్చి సెంటర్
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు
- రాణిగారితోటలో సమస్యలు ఫుల్.. పరిష్కారం నిల్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** పేరుకే యూనియన్ స్టాండ్లు.. అక్కడ సభ్యుల జాడ మాత్రం శూన్యం... రాణిగారితోటలోని ఆర్సీఎం చర్చి ఎదురుగా కాల్వలపై కొందరు వ్యక్తులు యూనియన్ బడ్డీలు, కమ్యూనిస్టు పార్టీ నేతల దిమ్మలను అప్పట్లో ఏర్పాటు చేసుకున్నారు. సిఐటీయు వాళ్లు ఏర్పాటు చేసిన బడ్డీల వినియోగం ప్రస్తుతం పూర్తిగా మరుగున పడిపోయింది. దీంతో బహిరంగ మల, మూత్ర విసర్జనలు చేసుకోవడానికి సీలింగ్ ముఠా, ఆటో డ్రైవర్లకు ఆర్సీఎం చర్చి సెంటర్ కేంద్ర బిందువైంది.. గతంలో భారీ చెట్లు ఉండటంతో ఆటోలు పార్కింగ్ చేయడానికి అవకాశం లేకుండా అందరూ సేద తీరేందుకు వీలుగా ఉండేదు. కాలక్రమేణా వాటిని తొలగించడం, సీలింగ్ మెటీరియల్ షాపుల సంఖ్య వీపరితంగా పెరగడంతో ఉదయం 7 గంటల నుంచే ఆటోల రద్దీ ఎక్కువై ఆ రోడ్డులో ట్రాఫిక్ కష్టాలను కోని తెచ్చిపెడుతుంది. ఇందుకు ప్రధాన కారణం స్థానిక పిఓపి వ్యాపారస్తులే అని స్పష్టంగా తెలుస్తోంది. రోడ్లపై విచ్చలవిడిగా పార్కింగ్ చేసే వ్యక్తులను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు మాత్రం.. కేవలం రాత్రి వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ డ్యూటీల్లోనే దర్శనమిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలోపం కొరవడటంతో పీఓపీ వర్కర్లు, ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు ఎప్పుడు కావాలంటే అప్పుడు అడ్డదిడ్డంగా ఆటోలను పార్కింగ్ చేయడంతో, వాటి చాటున యువకులే బహిరంగ మల, మూత్ర విసర్జనలు చేస్తూ.. ఆ ప్రాంతాన్ని అధ్వాన్నంగా మార్చేస్తున్నారు. రోడ్లకు అడ్డంగా పెడుతున్న పిఓపీ ఓనర్లకు సంబంధించిన ట్రక్ ఆటోలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

### దేవుడా..! మరీ ఇంతా ఘోరమా?

ప్రతి రోజు ఉదయం మహిళా పారిశుధ్య కార్మికులే ఆ వ్యర్థాలన్నీ తొలగిస్తుంటారు. ఆ సమయంలోనే కొందరు వ్యక్తులు మహిళ కార్మికుల కళ్లముందరే మూత్ర విసర్జన చేస్తుంటారని కనీసం స్పృహ కూడా అక్కడ ఉండే ఆటో, ముఠా వ్యక్తులు వ్యవహరిస్తుంటారని మహిళలు చెప్పుకోచ్చారు. ఆదివారం ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలకు పెద్ద ఎత్తున జనాలు వస్తారు. రోజు క్రైస్తవ సోదరులు ప్రార్ధనలు చేసుకోని వెళ్తుంటారు. ఆ దుర్వాసన చర్చి లోపల వరకు వస్తుందని తాము భరించలేకపోతున్నామని తెలుపుతున్నారు. ఇదే అంశంపై సూర్యప్రతినిధి ఆర్సీఎం చర్చి ఫాదర్ అంటోనిని కలిస్తే అనేక మార్లు ఫిర్యాదు చేశాం కానీ ఎవరు సరిగ్గా స్పందించలేదని, 2

# చేయిపట్టి నడిపించండి..

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించండి

ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టిపెట్టండి పొలం పిలుస్తోంది.. కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

మిగతా 2లో...



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** మన ఆరోగ్యవంతమైన జీవనానికి స్వచ్ఛమైన ఉత్పత్తులు అందించడంతో పాటు పర్యావరణానికీ మేలుచేసే ప్రకృతి వ్యవసాయంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, ఉద్యాన, సూక్ష్మ సేద్య విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల కార్యకలాపాలను ఆయా

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆస్తులకు

# కరువైన రక్షణ

- సర్వే పూర్తి కాకుండానే రాత్రికి రాత్రే షెడ్డును కూల్చివేసిన కోసూరువారిపాలెం గ్రామస్థులు
- కానరాని దేవాదాయశాఖ ఉద్యోగులు
- కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులపై దౌర్జన్యం

2



(మొదటిపేజీ తరువాయి)

## చేయిపట్టి నడిపించండి

శాఖల అధికారులు వివరించారు. జిల్లాలో ప్రధాన వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం ఎరువులు, విత్తనాల నాణ్యత పరీక్షలు, సీసీఆర్‌సీ కార్డుల పంపిణీ, పంట రుణాలు, పంటల బీమా తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. రైతులకు అధిక ఆదాయం లభించే ప్రత్యామ్నాయ పంటల సాగుపైనా రైతులను ప్రోత్సహించాలన్నారు. పత్తి వంటి పంటల్లో అంతర పంటలతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ విలువను పెంచే ఉద్దేశంతో మెరుగైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేందుకు అందుబాటులో ఉన్న ఐఎన్‌డి జీఏపీ సర్టిఫికేషన్ పైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు పంటల సాగులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేలా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాలను ప్రతి మంగళ, బుధవారాల్లో సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాలన్నారు. ఆర్ఎస్‌కే - ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విసన్నపేట, విజయవాడ రూరల్ మండలాల్లో మామిడి ప్రధాన ఉద్యాన పంటగా ఉందని అధికారులు వివరించారు. అదేవిధంగా జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, గంపలగూడెం మండలాల్లో మిర్చి ప్రధాన ఉద్యాన పంటగా ఉన్నట్లు తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (ఎన్ఎంఈవో)-ఆయిల్‌పామ్ కింద జిల్లాలో పంట వైవిధ్యంలో భా గంగా 2 వేల హెక్టార్ల మేర ఆయిల్‌పామ్‌ను విస్తరించాల్సిన ఉన్నందున.. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసా యం, అనుబంధ రంగాల అభివృద్ధికి, రైతు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏపీఎంఐపీ పీడీ పి.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ఇబ్బంది లేకుండా చర్యలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి వీర పాండ్యన్ అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ బుధవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సంబంధిత రెవిన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ అధికారులతో కలసి ఉయ్యూరు మండలం చిన్నవోగిరాల గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ధాన్యం సేకరణ ప్రక్రియ పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యం విక్రయంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రంలో ధాన్యం తేమశాతం పరిశీలన, ఆన్లైన్లో నమోదు వంటి విషయాలపై పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా వీర పాండ్యన్ మాట్లాడుతూ వర్షం వచ్చే అవకాశాలున్నాయని వాతావరణ సూచనలు వచ్చినందున కోసి ఆరబెట్టిన ధాన్యం మిల్లులకు త్వరగా తరలించేందుకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ధాన్యం త్వరగా మూవ్ చేయాలని ప్రత్యేకంగా చెప్పారని అన్నారు. మిషిన్లతో కోతలు జరుగుతున్నందున ఒకేసారి ఎక్కువ పరిమాణంలో మిల్లులకు వస్తున్నదని, ఇక్కడి మిల్లుల సామర్థ్యానికి మించి వస్తున్నందున, పక్క జిల్లాల మిల్లులకు పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ధాన్యం రవాణాకు వాహనాల కొరత నివారణకు అవసరమైన అదనపు వాహనాలు కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం లోకల్ వాహనాలు జిపిఎస్ లేకపోయినా ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని తెలిపామని, ఆన్లైన్లో నమోదు చేయగానే, ధాన్యం రవాణా వాహనంగా వినియోగించుకుని, ట్రక్ షీట్ జనరేట్ అవుతుందని తెలిపారు. వర్ష సూచనలను బట్టి పొలంలో కోయకుండా ఉన్న పంటను కాపాడుకోవాలని రైతులకు సూచించినట్లు తెలిపారు.

ధాన్యం తేమ శాతంలో మిల్లు వద్ద తేడాలు వస్తున్నట్లు రైతులు చెప్పిన సమస్యలపై మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో నిర్ణయించిన తేమ శాతం ఫైనల్ అన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ గ్రామాల వారి ధాన్యం దిగుబడి తో పాటు, ఏ రోజు ఎంత పరిమాణం ధాన్యం లిఫ్ట్ చేయగలం వంటి వివరాలతో ప్రణాళిక బద్ధంగా ధాన్యం ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. మెషిన్ల కోత వల్ల ధాన్యం ఒకేసారి మిల్లులకు వస్తున్నందున అవసరమైన గోనె సంచులు, వాహనాలు అదనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామానికి నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉయ్యూరు ఆర్డిఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు అధికారులతో వీర పాండ్యన్ సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఉయ్యూరు ఆర్డిఓ షారోన్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ డి సృజన, డీఎస్ఓ వి. పార్వతి, తాసిల్దారు సురేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏవో నిస్సి గ్రేస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ పబ్లిక్ టాయిలెట్స్ కట్టండి బాబోయ్







(మొదటిపేజీ తరువాయి)

గతంలో సమస్యను కార్పొరేటర్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్తే మిని పార్క్ మాదిరిగా నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లుగా ఆయన చెప్పుకోచ్చారు.

**ఆటో డ్రైవర్లే.. సమస్యకు మూలం**

రాణిగారితోటలోనే అధికశాతం ప్లాస్ట్ ఆఫ్ ప్యారీస్ షాపులు అధికంగా ఉండటంతో, వాటి రవాణాకు అధిక డిమాండ్ ఏర్పడింది. దీంతో ఆటో కార్మికులు ఆర్సీఎం స్కూల్ వద్ద విచ్చలవిడిగా ట్రక్కులు, ప్యాసింజర్ ఆటో లతో అదోక పార్కింగ్ జోన్‌గా తయారైంది. దీంతో మందుబాబుల ఆగడా లు కూడా అంతే తారా స్థాయికి చేరుకున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచే బహిరంగంగా మద్యం సేవిస్తూ, ఆ పక్కనే బహిరంగ మలమూత్ర విసర్జనలకు చేస్తూ ఆ ప్రాంతాన్ని భయంకరమైన అధ్వాన్నంగా మార్చేస్తు న్నారు. కేవలం ఆటో డ్రైవర్లు ఆర్సీఎం మెయిన్ రోడ్డుపై అడ్డదిడ్డంగా బండ్లను పార్క్ చేయడం వలన బహిరంగ మల, మూత్ర విసర్జనలు, దర్జాగా మద్యం సేవించడం వంటి కార్యకలాపాలకు ఆ ఆర్సీఎం సెంటర్ అవాస యోగ్యంగా మారిపోయింది. నియంత్రించాల్సిన పోలీసులు మాత్రం పైపైన చక్కర్లు కోడుతూ కాలం వెలదీస్తున్నారనే విమర్శలోస్తున్నాయి.

**ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిందే!**

అక్కడ మందుబాబుల ఆగడాలను కట్టడి చేసి.. ఆ ప్రాంతంలో ఏలాంటి అసాంఘిక కార్యకాలపాలకు తావులేకుండా పోలీసులు దృష్టిసారిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. విచ్చలవిడిగా పార్కింగ్ చేస్తున్న ఆటోలకు ప్రత్యామ్నయంగా మరోక స్థలాన్ని అధికారులే గుర్తించి, ప్రీపెయిడ్ ఆటోపార్కింగ్ స్టాండ్ ఏర్పాటు చేస్తే దానిని భరించేందుకు డ్రైవర్లంతా సిద్ధంగా ఉన్నారని చెప్పుకోస్తున్నారు. దాంతో పారిశుధ్యాన్ని మరింత మెరు గుపరచి మల, మూత్ర విసర్జనకు తావు లేకుండా చేయడానికి అవకాశ ముంది. నిరుపయోగంగా పడి ఉన్న ఆ బడ్డీలను తొలగించి, స్వయంగా వీఎంసీ వారే షాపులను నిర్మిస్తే వీఎంసీకి ఆదాయం కూడా వస్తుందని ప్రజలు భావిస్తున్నారు. రాణిగారితోట ప్రజల అవసరాల రీత్యా ఎక్కువగా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తే బహిరంగ మల మూత్ర విసర్జనలు పూర్తిస్థాయిలో తగ్గేందుకు అవకాశాలు మెండిగా ఉన్నాయి.

## పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకుండా చూసుకోవాలని,ఏర్పాటు చేసిన ట్రాక్టర్లను పెంచి వ్యర్థాలను సేకరించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశిం చారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం, సింగ్ నగర్, ఎక్సెల్ ప్లాంట్, బీసెంట్ రోడ్, పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, వ్యర్థల సేకరణకు వచ్చే ఆటో డ్రైవర్ల స్ట్రైక్ ఉన్నప్పటికీ నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి వెలితి లేకుండా చూసుకోవాలని, ఇప్పటికే పలు చోట్ల ట్రాక్టర్ల సహాయంతో వ్యర్థాలను సేకరిస్తున్నప్పటికీ, వ్యర్థ సేకరణ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ట్రాక్టర్లను పెంచి పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో ఇన్చార్జ్ యేసు పాదం పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆస్తులకు కరువైన రక్షణ

**మోపిదేవి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆధీనంలో ఉన్న ఆస్తులకే రక్షణ కరువైందని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దేవస్థానానికి చెందిన కోనేరు చెరువుకు సమీపంలోని షెడ్డును రాత్రికి రాత్రే కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన నరేష్ గ్రామస్థులతో కలసి జేసీబీ సహాయంతో కూల్చివేశారు. రీ సర్వే నెంబర్ 633లో దేవస్థానంకు 7 ఎకరాల 59 సెంట్లు స్థలం ఉండగా, దానికి పక్కనే కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన నరేష్ కు కొంత భూమి ఉంది. నరేష్కు దేవస్థానంకు చెందిన షెడ్డు స్థలానికి గత కొద్దికాలంగా వివాదం నడుస్తోంది. మండల డిప్యూటీ సర్వేయర్, జిల్లా సర్వేయర్ చేత పలు దఫాలుగా సర్వే నిర్వహించటం జరిగింది. మంగళవారం దేవస్థానం విజ్ఞప్తి మేరకు జిల్లా సర్వేయర్ సర్వే నిర్వహించి దేవస్థానంకు 7 ఎకరాల 59 సెంట్ల స్థలం ఉన్నట్లుగా అందులో చెరువు కూడా ఉన్నట్లు రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వటం జరిగిందన్నారు. దేవస్థానంకు ఉన్న స్థలం ఇప్పటికిప్పుడు నిర్ధారించలేమని, పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఎవరెవ్వరు ఎక్కడి వరకు ఉన్నారే ఆ విధంగానే కొనసాగాలని దేవస్థానం అధికారులు, కోసూరువారిపాలెం గ్రామస్థుల సమక్షంలో చెప్పటం జరిగింది. ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు దేవస్థానంకు చెందిన 7 ఎకరాల 59 సెంట్ల స్థలం చూపిన తర్వాతనే ఎవరి స్థలంలో వారు హద్దులు ఏర్పాటు చేసుకోవటం జరుగుతుందని తెలిపారు.





**రాత్రికి రాత్రే కూల్చివేత**

జిల్లా సర్వేయర్ ఆదేశాలు, హైకోర్టు ఉత్తర్వులు ధిక్కరించి కోసూరువారిపాలెం గ్రామస్థులు దేవస్థానం ఆధీనంలో ఉన్న షెడ్డును రాత్రికి రాత్రే కూల్చివేయటం జరిగింది. రాత్రి 10 గంటలు దాటిన తర్వా కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులతో కలసి వచ్చి స్థల యజమాని జేసిబి సహాయంతో షెడ్డును కూల్చే పనులు ప్రారంభించారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో ఆ కూల్చివేతను కవరేజీ చేయటానికి వచ్చిన మీడియా మిత్రులపై దౌర్జన్యానికి దిగారు. విషయాన్ని దేవదాయశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మీడియా వ్యక్తులు ప్రయత్నం చేయగా, ఏ ఒక్కరూ అందుబాటులోకి రాకుండా ఫోన్లు స్విచ్చాఫ్ చేసి ఉండటం గమనార్హం. బుధవారం దేవస్థానంకు చెందిన స్థలంలోని షెడ్డును కూల్చివేసిన ఘటనపై దేవస్థానం ఈవో దాసరి శ్రీరామవర ప్రసాదరావును వివరణ కోరగా, గత కొద్ది రోజుల క్రితం మండల డిప్యూటీ సర్వేయర్ సర్వే చేసి కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన వారికి హద్దులు చూపించటం జరిగిందని, ఆ హద్దుల ప్రకారం షెడ్డులో సగభాగం వారిదిగా నిర్ధారణ అయిందని తెలిపారు. దేవస్థానంకు చెందిన 7 ఎకరాల 59 సెంట్లు జిల్లా సర్వేయర్ ఇప్పటికిప్పుడు నిర్ధారణ చేయకపోవటంతో వారి హద్దుల ప్రకారం షెడ్డును కూల్చివేసినట్లు ఈవో తెలిపారు. షెడ్డులో కొంత భాగం మాత్రమే కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన వారికి వెళ్లినట్లు నిర్ధారించగా, షెడ్డును పూర్తిగా తొలగించి స్థలం మొత్తాన్ని వారు స్వాధీనం చేసుకున్నప్పటికీ దేవస్థానం అధికారులు స్పందించకపోవటంపై సర్వత్రా విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. దేవాలయానికి చెందిన స్థలాన్ని పరిరక్షించటంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని, దేవుడు ఆస్తులకు రక్షణ కరువైందంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆస్తు రక్షణకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా హిందూ భక్తులు కోరుతున్నారు.

# వేప నూనె పిచికారితో మామిడి పంటకు రక్షణ



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మామిడి పంటలో వేప నూనె పిచికారి చేయడం ద్వారా మామిడి పంటకు రక్షణ కలుగుతుంది అని అన్నారు. డాక్టర్ డి. సుధారాణి మామిడి పంటలో వేప నూనె పిచికారి చేయడం ద్వారా మామిడి ఆశించే తేనె మంచి పురుగు కాయ తొలుచు పురుగు పురుగు ఉధృతుని తగ్గించవచ్చు అని ఘంటసాల కు చెందిన కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త సుధారాణి వివరించారు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో మామిడి పై సమగ్ర యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు అలాగే తేనె మంచి పురుగు కాయ తొలుచు పురుగు ఉధృతుని తగ్గించుకోవచ్చు అన్నారు డాక్టర్ వి మంజుల వాణి సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరిస్తూ యూరియా ఫాస్ఫరస్ పటాస్ వినియోగించడం వలన వినియోగించ వలసిన పద్ధతులను వివరించారు డాక్టర్ కే రేవతి మామిడి పురుగుల తెగుళ్ల యాజమాన్య పద్ధతులను వివరించారు ఉద్యాన శాఖ అధికారి రమేష్ ఉద్యాన విభాగంలో సబ్సిడీలు లను వివరించి పలు రకాల పంటలకు అందించే సబ్సిడీ ద్వారా అధిక దిగుబడులు పొందాలని కోరారు ముందుగా మండల వ్యవసాయ అసిస్టెంట్ అధికారి కొక్కిలిగడ్డ తనూజ స్వాగతం పలికారు.

## దశమ మహా అన్నసమారాధన (సద్ది)లో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** దశమ మహా అన్నసమారాధన (సద్ది)లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ద్వారక తిరుమల దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త యస్.వి. నివృతరావు బుధవారం మధ్యాహ్నం పాల్గొన్నారు. మైలవరం పట్టణంలో వేంచేసియున్న ధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి దేవస్థానం, శివాలయంలో దీక్షాపరులకు మహాఅన్నసమారాధన కార్యక్రమం వరుసగా 10వ ఏడాది జరుగుతోంది. ఈ నెల 16 నుంచి ప్రారంభమైన అన్న సమారాధన 14.01.2025 వరకు నిర్విరామంగా కొనసాగుతుంది. అయ్యప్ప స్వామి భక్త బృందం, మైలవరం వారి ఆహ్వానం మేరకు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. అన్న సమారాధనను ప్రారంభించారు. భక్తులను, దీక్షాపరులను పలకరించారు. పదేళ్ళుగా సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న భక్తకమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ది.13.12.2024న శుక్రవారం దేవస్థానంలో నిర్వహించ తలపెట్టిన మండల పడిపూజకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. దేవస్థాన భక్త బృందం, స్థానిక నాయకులు, అయ్యప్పస్వామి భక్తులు సీపీ సుంకర అక్కయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 30న షిర్డీలో తెలుగు జాతీయ సదస్సు

### ముఖ్య అతిధిగా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రేతర తెలుగు సమాఖ్య వార్షిక సమావేశాలు, జాతీయ సదస్సు ఈ నెల 30, డిసెంబర్ ఒకటో తేదీ షిర్డీ నగరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భాష, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో షిర్డీ పట్టణంలో హోటల్ శాంతి కమల్ హాలులో ఈ నెల 30 వ తేదీ అఖిల భారత రాష్ట్రేతర తెలుగు ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వపు చైర్మన్, అవనిగడ్డ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ విచ్చేయనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశాలకు షిర్డీ తెలుగు సంఘం సహకారం అందిస్తుండగా, జాతీయ సాంస్కృతిక ప్రదర్శనలు, భాషా, సాహిత్య సదస్సులు ఏర్పాటు చేశారు. 30 వ తేదీ రాష్ట్రేతర తెలుగు సమాఖ్య సభ్యుల ఊరేగింపు, అనంతరం సభ ఏర్పాటు చేశారు. శ్రీసాయి నివాస్ మెగా రెసిడెన్సీ హోటల్ నుంచి సభ ప్రాంగణం శాంతి కమల్ హోటల్ వరకు రాష్ట్రేతర తెలుగు సమాఖ్య సభ్యుల ఊరేగింపు జరుగుతుంది. షిర్డీ తెలుగు సంఘం అధ్యక్షులు మండవ రాజా, రాష్ట్రేతర తెలుగు సంఘం అధ్యక్షులు రాళ్ళపల్లి సుందర రావు, రాష్ట్రేతర తెలుగు సంఘం ప్రముఖులు, కార్యనిర్వాహక అధ్యక్షులు కే.కోటేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు, టీటీడీ దేవస్థానం ధార్మిక మండలి, జోనల్ అధ్యక్షులు డాక్టర్ ఏ.రాధాకృష్ణరాజు (కర్ణాటక), రాతెస పూర్వ అధ్యక్షులు పి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పివిపిసి ప్రసాద్ ఏర్పాట్లు చేస్తున్నారు.



## పరుచూరి అంతిమయాత్రలో ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు నవంబర్ 27 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం హనుమంత పురం గ్రామంలో మృతి చెందిన తెలుగుదేశంపార్టీ మండల కమిటీ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పరుచూరి వెంకటేశ్వరరావు మృతదేహానికి స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు మండల పార్టీ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ గా గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారని ఆయన లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు. అనంతరం వెంకటేశ్వరరావు అంతిమయాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొనడమే కాకుండా పాడిని కూడా మోయటం విశేషం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జానకమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు నవంబర్ 27 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం కపిలేశ్వర పురం గ్రామంలో తోడేటి జానకమ్మ మరణించగా ఆమె పార్థివదేహానికి స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చురుకుగా టీడీపీ సభ్యత్వ నమోదు



చల్లపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చల్లపల్లిలో చురుకుగా సాగుతోంది. స్థానిక పడమరవీధిలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక టీడీపీ సభ్యత్వాలు తీసుకున్నవారికి కార్డులు అందచేశారు. పలువురు కార్యకర్తలు కొత్తగా సభ్యత్వాలు తీసుకోగా, గతంలో తీసుకున్నవారు రెన్యువల్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బళ్ల వాసు, కంతేటి నళిని, టీడీపీ నేతలు రావి చిట్టి, మోర్ల శివ, షేక్ నబీఘోరి, రావి రాజు, పఠాన్ జిలానీ, బందెల రాఘవులు, బూసం డింబకేశ్వరరావు, మేకా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## 100 పాఠశాలల్లో డిజిటల్ స్మార్ట్‌బోర్డ్‌లను ఏర్పాటు చేసిన హెచ్‌సిసిబి

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఒడిశా, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణలోని 100 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో వై4డి ఫౌండేషన్ సహకారంతో హిందూస్తాన్ కోకా-కోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) డిజిటల్ స్మార్ట్‌బోర్డ్‌లను ఏర్పాటు చేశారు. హెచ్‌సిసిబి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా, ఆధునిక విద్యా సాంకేతికతను సమగ్రపరచడం ద్వారా తరగతి గది అభ్యాసాన్ని మెరుగుపరచడం, ఇంటరాక్టివ్‌ను ప్రోత్సహించడం, దాదాపు 15 వేల మంది విద్యార్థులకు ఆకర్షణీయమైన అభ్యాస వాతావరణాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ లక్ష్యం. తరగతి గదిలో సాంకేతికతను మిళితం చేయటం ద్వారా, కొత్తగా ఇన్‌స్టాల్ చేయబడిన స్మార్ట్ బోర్డ్‌లు ఇంటరాక్టివ్, ఆకర్షణీయమైన, డైనమిక్ లెర్నింగ్ వాతావరణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్‌సిసిబి చీఫ్ పబ్లిక్ అఫైర్స్, కమ్యూనికేషన్స్ సస్టైనబిలిటీ ఆఫీసర్ హిమాన్షు ప్రియదర్శి పేర్కొన్నారు.

## ఏపీలో కీలక మైలురాయిని అధిగమించిన యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో స్కూల్స్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 50 వేల మంది విద్యార్థులకు అందించాలని గతేడాది డిసెంబరులో నిర్దేశించిన ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని మెల్బోర్న్ విశ్వవిద్యాలయం విజయవంతంగా అధిగమించి, 60 వేల మంది విద్యార్థులను దాటింది. 2020 నుండి భారతదేశం అంతటా 150కి పైగాపాఠశాలల నుండి 70 వేల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో చేరారు. పుణె, మధురైలోని ఏడు పాఠశాలల్లో ప్రారంభమైన ఈ కార్యక్రమం 2023 నాటికి ఏపీలోని ఐదు జిల్లాల్లోని వందకు పైగా ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించిందని మెల్బోర్న్ విశ్వవిద్యాలయం డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ వెల్లడించారు.

## ప్రత్తిపాటి నాగరాజు మరణం చాలా బాధాకరం

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



జి కొండూరు మేజర్ న్యూస్ : మండలంలోని వెల్వడం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ప్రత్తిపాటి కిరణ్ కుమార్ తండ్రి ప్రత్తిపాటి నాగరాజు ఆకస్మిక మరణం చాలా బాధాకరమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈనెల 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగరాజు మృత్యువాత పడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు బుధవారం వెల్వడం గ్రామంలోని వారి నివాసానికి చేరుకుని, ప్రత్తిపాటి నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో సమర్థవంతంగా పనిచేయాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నూతనముగా నియమితులైన అంగన్వాడి టీచర్లు (కార్యకర్తలు), హెల్పర్ల(సహాయకులు)లకు నియామక పత్రాలను కూటమి నేతలు, అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అందజేశారు కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా వారి విధులను సక్రమంగా నిర్వహించాలని ఏమరపాటుతో లేకుండా జాగూరకతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇద్దరు లబ్ధిదారులకు ఆర్థికసాయం మంజూరైంది. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ సాయాన్ని చెక్కుల రూపంలో మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం పట్టణానికి చెందిన కలకొండ రామారావుకి రూ. 80వేలు, సబ్జాపాడు గ్రామానికి చెందిన మోదుగువరపు శివకుమారికి రూ. 44వేలు సి.ఎం. ఆర్.ఎఫ్ నుంచి మంజూరయ్యాయి. వీరు గతంలో అనారోగ్యానికి గురి కాగా శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. వీరికి చెక్కులతో పాటు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపిన లేఖలను కూడా అందజేశారు. వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్ నిర్వహించిన అవనిగడ్డ సెయింటాన్స్ స్కూల్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా అవనిగడ్డ సెయింటాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ మాక్ పార్మెంట్లో కమ్యూనల్ వ్యవస్థలపై చర్చ నిర్వహించారు. దేశ పార్లమెంటరీ సభ వాతావరణాన్ని కంటికి కట్టినట్టు నిర్వహించి స్కూల్ విద్యార్థులు అందరూ వీక్షించేందుకు ఏర్పాటు చేశారు, పార్లమెంటు సభలో వివిధ కమ్యూనిటీ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భారత రాజ్యాంగం నిర్దేశించిన కులమత రహిత సమానత్వ సమాజం నిర్మించాలని సభలో వాదనలు వినిపించారు. అధికార ప్రతిపక్ష నేతలుగా విద్యార్థులు పాలు భాషల్లో ప్రసంగించారు. ఈ వాడి వేడి సభలో పార్లమెంట్ సభాపతిగా సృజన. ప్రధాన మంత్రిగా నికిల్. హోంమంత్రి గా రిషిత. ఆర్థిక మంత్రిగా రేణుకా. ఆరోగ్య శాఖ మంత్రిగా సాత్విక జోయ్. రక్షణ మంత్రిత్వ శాఖ గా శ్రీవల్లి. విద్యాశాఖ మంత్రిగా కార్తికేయ. ఇతర శాఖలకు మరికొందరు విద్యార్థులు తమ పాత్ర లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమం నిర్వహణ స్కూల్ ప్రిన్సిపల్ అమలా పుష్పం నేతృత్వంలో ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

# సివిల్ కోర్టు హాల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ కమిటీ సర్కులర్ ప్రకారం, నందిగామ మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యా సాగర్ అధ్యక్షతన బాలవివాహ ముక్తభారత్ ప్రోగ్రాంలో భాగంగా, బాల్య వివాహాలను నిరోధించాలని, బాల్య వివాహాలపై, నందిగామ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో, న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ బాల్య వివాహము అంటే, యుక్త వయసు రాకముందే పెళ్లి చేసుకోవడం అని, అమ్మాయికి 18 సంవత్సరములు నిండాలి. అబ్బాయికి 21 సంవత్సరములు నిండాలి, ఇది అతిక్రమించిన వారికి, బాల్యవివాహాలు నిరోధక చట్టం 2006 ప్రకారం, రెండు సంవత్సరంలు జైలు శిక్ష, లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుంది. 18 సంవత్సరములు లోపు పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే, పోక్సో చట్టం 2012 ప్రకారం కేసు తీవ్రతలను బట్టి, శిక్షించడం జరుగుతుంది. బాల్య వివాహాల గురించి, ఈ నెల 27- 11- 2024 నుండి 5 - 12 -2024 వరకు అవేర్నెస్ క్యాంపులు పెట్టి, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అద్దంకి మణిబాబు, సంయుక్త కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, గింజుపల్లి రమేష్, ఆజాద్, కొమ్మినేని మౌళేశ్వరరావు, తుళ్లూరి విశ్వేశ్వరరావు, నూతక్కి తారాసింగ్, దున్న కోటేశ్వరావు, న్యాయవాదులు పాల్గొన్నారు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం కరుణకుమారి, వెంకట రావమ్మ,తారాహి,శ్రీలత,అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి





**పెడన,మేజర్ న్యూస్ :** ధాన్యం సేకరణలో రైతుల, మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బుధవారం గూడూరు మండలం రాయవరం అడ్డరోడ్డు వద్ద ధాన్యం ఆరబెట్టిన రైతులతో మాట్లాడి ధాన్యం విక్రయంలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడున్న కొంతమంది రైతులు మాగంటి బాపూజీ, రంగబాబు, నాగమల్లేశ్వరరావు తదితరులు ఈనెల 25న కోత కోశామని, గూడూరు మండలంలో దగ్గర్లో మిల్లులకు ధాన్యం తోలామని, అయితే ఆన్లైన్ ఇంకా చేయలేదని తెలుపగా, కలెక్టర్ సంబంధిత మిల్లుల కస్టోడియన్ అధికారులతో మాట్లాడి వెంటనే ఆన్లైన్ చేయించాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గూడూరు మండలంలోని తరకటూరుపాలెంలో గోమతి రైస్ మిల్ ఆకస్మికంగా సందర్శించి ధాన్యం సేకరణ గురించి మిల్లర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు మిషన్లతో కోత కోయించడం వల్ల ఒకేసారి ఎక్కువ పరిమాణంలో ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని, మిల్లు కెపాసిటీ బట్టి ధాన్యం స్వీకరిస్తున్నామని, ఎక్నాలెడ్జ్మెంట్ పెండింగ్ లేదని తెలిపారు. బ్యాంకు గ్యారంటీ రెండున్నర కోట్లు కాగా, ఇప్పటి వరకు 80 లక్షల విలువైన ధాన్యం ప్రొక్యూర్ చేసినట్లు మిల్లర్ కలెక్టర్ కు వివరించారు. కష్టం మిల్లింగ్ డెలివరీ చేస్తున్నారా అని ప్రశ్నించడంతో, వెబ్సైట్ సమస్య ఉందని, వెబ్ సైట్ ఓపెన్ కాగానే బియ్యం ఉత్పత్తి ప్రారంభిస్తామని మిల్లరు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 108 రోజుల హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం కొనసాగుతుంది లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థాన ఆవరణలో గల అర్చన మండపంలో లోక కళ్యాణార్థం భక్తుల యొక్క ఆయురారోగ్యా అభివృద్ధికి పాడి పంటల సమృద్ధికి సౌభాగ్యం కలగజేసేందుకు ప్రత్యేకంగా 108 రోజులు పాటు రోజుకు 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం ప్రతిరోజు జరిపేందుకు ఆంజనేయ స్వామి వారి ఆజ్ఞ మేరకు గత నెల 16వ తేదీ బుధవారం ఉదయం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి రాజాలు ప్రారంభించారు.

హనుమాన్ చాలీసా పారాయణలో భాగంగా బుధవారం స్వామివారికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు అన్నపురెడ్డి హిమగిరి ప్రసాద్ శిరిడి సాయి అన్న ప్రసాద నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహిం చారు. సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామివారికి హనుమాన్ చాలీసా పారాయణలో భాగంగా 54వ రోజు అయిన డిసెంబర్ 8వ తేదీ ఆదివారం స్వామివారికి విశేష అభిషేకాలు మన్యసూక్త హోమం జరుగుతాయని 102 రోజు అయిన జనవరి 25వ తేదీ శనివారం స్వామి వారికి విశేష పూజలు అభిషేకాలు ఒక లక్ష 8 గార్లతో వడ పూజలు జరుగుతాయి అని జనవరి 31వ తేదీ 108వ రోజు శుక్రవారం స్వామివారికి విశేష పూజ అనంతరం వారి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు చిట్టా ప్రసాదు చెప్పారు. కావున ప్రతిరోజు జరిగే హనుమాన్ చాలీసా పారాయణములో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపా కటాక్షాలు పొందాలి అన్నారు.



## బీఆర్ నాయుడుని అభినందించిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ట ఇనుమడిస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మనుగా బాధ్యతలు చేపట్టిన టీవీ 5 న్యూస్ ఛానల్ అధిపతి బీఆర్ నాయుడును మండలి బుద్ధప్రసాద్ బుధవారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల పవిత్రత, ప్రాశస్త్యము ద్విగుణీకృతమయ్యేలా బీఆర్ నాయుడు శ్రీవారి సేవ చేస్తారన్నారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడును ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, అల్లుడు శీలం అశ్విన్ కుమార్ మర్యాద పూర్వకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం అమ్మే విషయంలో రైతులకు అండగా నిలుస్తా..





**పామర్రు నంబర్ 27 మేజర్ న్యూస్ :** ధాన్యం అమ్మే విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను పరిష్కరించి రైతులకు వెన్నుదన్నుగా నిలవాలనే లక్ష్యంతో ఉన్నట్లు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. బుధవారం ఆయన పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో ధాన్యం రాశులను, కాటా వేస్తున్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కొద్దిసేపు ముచ్చటించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఇబ్బందులను తెలుసుకునేందుకే క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం తోలేందుకు అవసరమైన వాహనాలు ఏర్పాటు చేయడం, వాటిని కూడా వాతావరణ పరిస్థితి దృష్ట్యా వాహనాలకు జీపీఎస్ సిస్టం లేకుండా చూడాలని, అలాగే మిల్లర్లు రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని కోరారు. అధికారులు కూడా ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. రైతులకు ధాన్యం అమ్మకం విషయంలో ఎటువంటి సమస్య ఎదురైనా జిల్లా జాయింట్ కలెక్టర్ ఇచ్చిన సెల్ నెంబర్ ను వినియోగించుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అప్పటికీ పరిష్కారం కానట్లయితే సమస్యను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మిల్లర్లు కూడా సహృదయంతో స్పందించి రైతులకు మేలు చేసే విధంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఎంతో కష్టంతో, వ్యయంతో రైతులు పండించిన ధాన్యాన్ని వారు విక్రయించే ప్రయత్నంలో ప్రతి ఒక్కరు పూర్తిగా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ క్షేత్ర పర్యటనలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు వీరపనేని శివరాం, మూడే శివశంకరరావు, కొల్లిపర బాబి, దాలిపర్తి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రోడ్ల మీద ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించిన గుడివాడ సి.పి.ఎం. పార్టీ నాయకులు



**నందివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామంలో బుధవారం సిపిఎం పార్టీ నాయకులు రైతులు పడుతున్నా కష్టాలను పరిచిలించారు. రైతులు ధాన్యం ఆరబోసుకోవటానికి ప్లేసులు కూడా లేక జిల్లాలోనే రోడ్లు పక్కన ధాన్యాన్ని రైతులు ఆరబోసుకుంటారన్నారు. ఆర్బికే కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. కానీ ఆర్బికే కేంద్రాల్లో తేమ చూసే మిషనరీస్ లేక,సంచులు లేక ట్రాన్స్పోర్ట్ కూడా లారీలు, వెహికల్స్ లేక ఎక్కడి దాన్యం అక్కడే నిలిచి పోయిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా 1725 రూపాయిలు ధర నిర్ణయించారన్నారు. తేమశాతం ఎక్కువగా ఉందనే పేరుతో మిల్లర్స్ 1400 నుంచి 1500 లోపు కొనుగోలు చేస్తూ న్నారన్నారు. దీని వలన రైతు సుమారు 10 వేల నుంచి 12 వేల రూపాయలు నష్టపోతున్నారన్నారు.కాబట్టి రైతుకు మేలు చేసే వ్యవసాయ శాఖ,అట్లాగే ప్రభుత్వం ఆలోచించి రైతుకు మేలు చేసే విధంగా మిల్లర్స్ తో మాట్లాడి రైతులకు అదనంగా కొంత డబ్బులు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి.రైతు సంఘం నాయకులు నీలం మురళీకృష్ణ రెడ్డి. సిఐటియు నాయకులు రేపాని కొండ.సింగవరపు రాంబాబు. వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



శాసనసభ్యులు కృష్ణప్రసాదు చేతుల మీదుగా

## శ్రీ వైష్ణవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ప్రారంభం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వైష్ణవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, సేవా దృక్పథంతో ఆసుపత్రి నిర్వహించాలని సూచించారు. మైలవరం ప్రముఖులు, ద్వారక తిరుమల దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త యస్.వి. నివృతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ హాస్పిటల్‌లో అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు అతి తక్కువ ఖర్చులతో వైద్యం అందించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. 24/7 డాక్టర్స్ అందుబాటులో ఉండి అన్ని రకముల ఎమర్జెన్సీ కేసులు చూస్తారని, హాస్పిటల్‌లో ల్యాబ్, ఫార్మసి, ఆపరేషన్ థియేటర్, అంబులెన్స్, ఆక్సిజన్ సౌకర్యం కలదని లాపరోస్కోపి ద్వారా ఆపరేషన్ సౌకర్యం కూడా ఉందని యాజమాన్యం తెలిపింది. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 104వ ఆర్యవైశ్య బాల భక్త సమాజం కార్తీక వన సమారాధన





**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు మునేటి తీరాన గల సంగమేశ్వర రావు భద్రయ్య మామిడి తోటలో బుధవారం కార్తీక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని 104వ ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎక్కడ జరగని విధంగా తెలుగు ఉభయ రాష్ట్రాల నుండి ఆర్యవైశ్య బాల భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమరాధనకు ఆర్యవైశ్యుల కుటుంబాలు తరలి వచ్చారు. ఈ వన సమారాధనలో పురోహితులు ఆంజనేయ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదోక్తంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు, మహిళలు పలు రకాల నోములు పూజలతోపాటు పలు సాంస్కృతి కార్యక్రమాల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటపాటలతో కుటుంబ సభ్యులతో కలిపారు. 5000 మంది పైగా నిర్వహించిన అన్నపూర్ణ సేవలో వన సమారాధన కన్నుల పండుగ జరిగింది. ఆర్యవైశ్య బాల భక్త సమాజం సభ్యులు ఏర్పాట్లను పరివేక్షణ చేశారు. 104వ ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన మహోత్సవంలో శాసన సభ్యులు, ఏపీ పిఎసి సభ్యులు టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఈ కార్యక్రమంలో బొగ్గవరపు రాజా, ఏచూరి రాము, కమిటీ చైర్మన్, సభ్యులు కుంచెం లక్ష్మీనారాయణ, పారేపల్లి సాయి, నగరికంటి నరేష్, సముద్రాల మధు,, మల్లికార్జున రావు,వేణుమాధవ్, మోటమర్రి లక్ష్మి, చవట నాగేశ్వరరావు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కోటి దీపోత్సవం



**పామర్రు నవంబర్ 27 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన కోటి దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని ఉత్సాహంగా దీపాలను వెలిగించి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, ప్రధాన కార్యదర్శి లుక్కా రేణుకరావు, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా నాయకులతో కలిసి దీపాలు వెలిగించడంతో పాటు పూజా కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

## పెనమకూరులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**పామర్రు నవంబర్ 27 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ నందేటి గంగాభవాని ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మరీదు వెంకట శివ మధు బాబు, మాజీ సర్పంచ్‌లు సూరపనేని వెంకటేశ్వరరావు, పెద్దు పిచ్చేశ్వరరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు తలశిల శ్రీనివాస్ ప్రసాద్, నీటి సంఘాల మాజీ డైరెక్టర్ మొవ్వ శేషగిరిరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యుడు మరీదు పరుశురాం, పంచాయతీ కార్యదర్శి పిచ్చయ్య లతోపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగాభవాని మాట్లాడుతూ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాంల సారథ్యంలో తమకు నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## కొండేటి వితరణతో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరు తాడేపల్లిలో జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులకు కొండేటి డిజిటల్ ఫోటో స్టూడియో వారి ఆధ్వర్యంలో కొండేటి శ్రీనివాసరావు, కొండేటి కొండలరావు వారి తల్లి కొండేటి అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం 350 భోజనం ప్లేట్లను బుధవారం వితరణ గావించారు. హైస్కూల్లో మధ్యాహ్న భోజనం చేసేందుకు విద్యార్థులకు వీటిని అందజేసినట్లు వారు వెల్లడించారు. కొత్తూరు తాడేపల్లి సర్పంచి ఉయ్యూరు గోపాలరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నీలా కమలాకర్, కొత్తూరు తాడేపల్లి విద్యా కమిటీ చైర్మన్ కొత్తపల్లి విజయ్ తదితరులు అందజేశారు. గ్రామ పెద్దలు, స్థానికులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బంది కొండేటి శ్రీనును ప్రత్యేకంగా అభినందించారు.

## కల్పనాకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు



**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్:** జిల్లా సమైక్య అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన కందుల కల్పన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలుగు దేశం నాయకులు కొండూరు వెంకట్రావు, ఏపూరి నాగేశ్వరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భారత దేశపు మొట్టమొదటి స్నాప్ డ్రాగన్ ఎలైట్ ఫ్లాగ్ షిప్‌తో రియల్ మీ జీటీ 7 ప్రో



**విజయవాడ, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** రియల్ మీ యువతలో అత్యంత పేరుగాంచిన బ్రాండ్. చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్న రియల్ మీ జీటీ 7 ప్రో ని భారత దేశపు మొట్టమొదటి స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఫ్లాగ్ షిప్ చిప్ సెట్ తో పరిచయం చేసింది. 'పుట్టిందే అధిగమించడానికి' అనే గమ్యంతో జీటీ డిజైన్ చేయబడినది. ఇది ఎక్కడా చూడని పనితీరుని అందిస్తుంది. రియల్ మీ జీటీ 7 అనేది ఎక్కడా చూడని పరికరం. అది పరిశ్రమ వివిధ మొదళ్ళను మెరుగుపరుస్తుంది. భారత దేశంలో స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ఫ్లాగ్ షిప్ చిప్సెట్ ఫీచర్ ని అందించే మొదటి పరికరం ఇది. పనితీరుకు కొత్త ప్రమాణాలను సెట్ చేస్తుంది. అది ఆన్ టు టు స్కోర్ తో 3 మిలియన్ల మందికి మెరుగైన పనితీరు తో నిలుస్తుంది. ఫోటోలు తీసుకోవాలి అనుకునే వారికి సోనీ ఐఎంఎక్స్ 882 పెరిస్కోప్ కెమెరా తో వస్తుంది. పరిశ్రమలో మొదటి ఏ ఐ కింద ఫోటోగ్రఫీ మోడ్ ని అందిస్తుంది. వినియోగదారులు నీరు కింద కూడా ఆకర్షణీయమైన చిత్రాలను తీసుకునే విధంగా చేస్తుంది.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన




**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** బాల్య వివాహాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని విద్యార్థులకు వాసవి మహిళా మండలి జిల్లా కోఆర్డినేటర్ పి శాంతి అవగాహన కలిగించారు. బుధవారము ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అన్న పరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరము అని అనేక సమస్యలు ఇబ్బందులు ఎదురవు తాయి అన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలను నివారణకు అన్ని విధాల పోలీస్ శాఖ కృషి చేస్తుంది అని అన్నారు. బాలికలపై బ్యాడ్ టచ్ లు సంఘటనలు ఎదురు అయినప్పుడు ఏ విధంగా స్పందించాలి సైబర్ మోసాలకు బలి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు సామాజిక వ్యక్తిగత జీవితంపై కలిగే ప్రభావాల గురించి వివరించారు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల లో భద్రతపై ఏమైనా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే ఏ విధంగా పోలీసువారికి సమాచారం తెలియజేయాలో అని వివరిస్తూ 112, 1930 నెంబర్లు ద్వారా సమాచారం ఇవ్వాలి అన్నారు ప్రిన్సిపాల్ పి రేఖ రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలికలు మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** బాలికలు మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని మహిళా పోలీస్ వేమూరి లావణ్య సూచించారు. బాల్యవివాహ రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి ఎస్ ఆర్ వై ఎస్ పి హైస్కూల్ ఆవరణలో బుధవారం ఉదయం కిషోరీ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధికి ఆటంకం కలిగించే బాల్య వివాహాలు నేరమని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకారం అవసరమని అన్నారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియా ప్రభావం ప్రస్తుతం ప్రతి ఒక్కరిపై పడుతుందని వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానికంగా ఉన్న అంగన్వాడీ వర్కర్కి గాని, మహిళా పోలీసుకు గాని పోలీస్ స్టేషన్లో గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి గాని తెలియపరిచి బాల్య వివాహాన్ని అడ్డుకోవాలని పేర్కొన్నారు. చివరగా బాల్యవివాహానికి వ్యతిరేకంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎస్ సుదర్శన్, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ గంగాభవాని, ఈశ్వరి, పద్మజాకుమారి, రమణకుమారి, సత్యవతి, హేమలత, కిషోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు శిక్షణ ఒక విలువైన నైపుణ్యంగా ఉంటుంది







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోగల రోటరీ క్లబ్ హాలులో జరిగిన సమావేశంలో కొల్లు నీలిమ ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారు 6 లక్షల రూపాయల విలువచేసే 25 కుట్టు మిషన్లను ఉచితంగా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు కొల్లు నీలిమ, రోటరీ క్లబ్ గవర్నర్ రావూరి సుబ్బారావు దత్త లు అందజేసి నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ అధినేత, కొల్లు నీలిమ మీడియాతో మాట్లాడుతూ. ఒక కుటుంబం ముందుకు రావాలి అంటే మహిళపాత్ర ఎంతో ఆదర్శంగా పోషించాలి అన్నారు. కుటుంబంలో మహిళ ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తూ పిల్లలను, ఆ కుటుంబాన్ని ఎలా వృద్ధిలోకి తేవాలి అని ప్రతినిత్యం ఆలోచిస్తూ పేదరికంతో సరిపోయి సరిపోని డబ్బులతో కుటుంబ గౌరవం కోసం ప్రతినిత్యం పోరాటం చేసే మహిళలకు అండగా ఉండాలి అనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ వారు చక్కటి ఆలోచన చేసి 15 రోజులపాటు రోటరీ హాలులో ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా ఈరోజు 25 కుట్టు మిషన్లు పేద మహిళలకు అందిస్తున్న రోటరీ క్లబ్ వారి సేవలు మరువలేనివి అన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ ఒక విలువైన నైపుణ్యంగా ఉంటుంది. కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు ఆర్థిక స్వవలంబన, స్వయం నిర్భరం,, అవగాహన పెంచేందుకు సహాయపడుతుంది అన్నారు. అన్ని వర్గాల మహిళలకు ప్రాథమిక కుట్టు, టైలరింగ్ నైపుణ్యాలు అందించడం, మహిళలను ఒక ఉపాధి అవకాశంగా కుట్టు నేర్పించడం, వస్త్ర తయారీ, ఫ్యాషన్, కుట్టు వ్యాపారం ప్రారంభించడానికి మహిళలను ప్రోత్సహించడం, మహిళలు తమ కళాత్మకతను ఉపయోగించి ఆర్థిక స్వాలంబన సాధించడంలో విశ్వాసాన్ని పెంచడం. వ్యాపార సంబంధాలు, ధర నిర్ణయం, మార్కెటింగ్ వంటి కటింగ్, అమ్మకాలు నేర్చుకునే అవకాశాలు మహిళలు వారి సామర్థ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. రోటరీ క్లబ్ హాల్ లో గత 15 రోజుల నుంచి కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ఇచ్చి మహిళలను తీర్చిదిద్ది వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ సేవలు ఎనలేనివని కొల్లు నీలిమ అన్నారు. గత 15 రోజుల నుంచి రోటరీ క్లబ్బులో వివిధ డిజైన్లతో మహిళలు కుట్టిన వస్త్రములను కొల్లు నీలిమ పరిశీలించి కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలను మెచ్చుకున్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొల్లు నీలిమ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, రోటేరి ఎన్,గవర్నర్, రావూరి సుబ్బారావు దత్త (దత్త), రొటేరియన్ ఎం. భాస్కరరావు, సీనియర్ రోటరీ ఎన్, డాక్టర్ బి. ధనవంతరి ఆచార్య, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్, ఏ.జ్యోతి, మహేష్ చందు జాజు, జి. కృష్ణారెడ్డి, మచిలీపట్నం రోటరీ క్లబ్ అధ్యక్షుడు, లింగం మోజెస్, చల్లపల్లి ప్రసాద్, శివ బాబు, అజ్మతున్నీసా, సాయి ప్రసాద్, డాక్టర్ రావి శ్రీనివాస్, మైకేల్ రవిశంకర్, గొరపవన్ కుమార్, ఏ. సాయి ప్రసాద్ నూర్జహాన్, శంషాద్ బేగం, పి. వి. గాయత్రి, బడుగు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## డెమొక్రటిక్ పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నాగరాజు



జి.కొండూరు మేజర్ న్యూస్ : డెమొక్రటిక్ పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శిగాజి కొండూరు మండలంలోని గంగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న డాక్టర్ పెదగమల్ల నాగరాజును పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీను పి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు నాగరాజు గతంలో ఏ కొండూరు మండల కార్యదర్శిగా మైలవరం మండలంలో జిల్లా కౌన్సిలర్ రాష్ట్ర కౌన్సిలర్ గా జి.కొండూరు మండలంలో అధ్యక్షునిగా మూడు పర్యాయాలు రాష్ట్ర కార్యదర్శిగా యూనియన్ ప్రచురణలకర్త రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తన వంతు బాధ్యతగా ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీనుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జి కొండూరుకు చెందిన డెమొక్రటిక్ పిఆర్టియు నాయకులు పూర్ణ దేవిరాజు రామారావు ఏ శ్రీను కిరణ్ వాసు అక్బర్ పాషా సురేంద్ర పటాపంచలనాగరాజు జివి రామకృష్ణ విజయ్ కుమార్ రాజ్ కుమార్ వెంకట్రావు దుర్గారావు శోభనాచలం మహిళా కార్యదర్శి వరలక్ష్మి సత్యవాణి తదితరులు నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్లు అందజేత




**నందిగామ, నవంబర్ 27, మేజర్ న్యూస్:** శ్రీ చైతన్య నాసా విద్యార్థులకు ప్రిన్సిపాల్ రమేష్ పవారి ఆధ్వర్యంలో నాసా కిట్లు పంపిణీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నాసా కిట్లు పాలిటెక్నిక్ కాలేజ్ ఫిజిక్స్ హెచ్ ఓ డి రవీంద్ర అందజేశారు. రైతు పేటలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో నాసా విద్యార్థులు నాసా సంబంధించిన ప్రాజెక్టు తయారు చేస్తున్నారు స్పేస్ హోటల్స్ స్పేస్ కాలనీలు అనే ప్రాజెక్టు తయారు చేస్తున్నారు విద్యార్థులు నాసా కు సంబంధించి ప్రాజెక్టు కు ఉపయోగపడే విధంగా నాసా విద్యార్థులకు శ్రీ చైతన్య స్కూల్ తరఫున నాసా కిట్లు పంపిణీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు కిట్లు పాలిటెక్నిక్ కాలేజ్ ఫిజిక్స్ హెచ్ ఓ డి రవీంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వినోద్ ఏజీఎం మురళీకృష్ణ. డీన్ జాన్ బాబు సి బ్యాచ్ ఇంచార్జ్ సుధీర్ నాసా ఇంచార్జ్ రాజేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టీడీపీ నేత మేనల్లుడి మృతి



**జి.కొండూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని దేవుని చెరువుకు చెందిన టీడీపీ నాయకులు వేముల బాబు మేనల్లుడు, యువకుడు ఉప్పు ప్రసాద్ (24) ఈ నెల 25న మృతి చెందారు. అతను ఇటీవల అగస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు. మెరుగైన వైద్య చికిత్సలు అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. అకస్మాత్తుగా యువకుడైన ఉప్పు ప్రసాదు మృతి చెందేసరికి స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం దేవుని చెరువులోని వారి నివాసానికి చేరుకుని ఉప్పు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. చిన్నవయసులోనే ప్రసాద్ చెందటం చాలా బాధాకరమని వ్యాఖ్యానించారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి సూచించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి స్వే పోటీలకు ఎంపికైన చల్లపల్లి మదర్ థెరీసా హైస్కూల్ విద్యార్థులు

### రాష్ట్రస్థాయి పోటీలలో 4 బంగారు పతకాలు, మరో 1 రజిత పతకం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 7, 8,9వ తేదీలలో హర్యానాలో జరిగే జాతీయ స్థాయి స్వే పోటీలకు చల్లపల్లి మదర్ థెరీసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు స్కూల్ కరెస్పాండెంట్ ఆండ్రూ గోమ్స్ తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ లో భాగంగా ఈనెల 24, 25వ తేదీలలో చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి స్వే ఛాంపియన్ షిప్ పోటీలలో మదర్ థెరీసా హైస్కూల్ నుంచి మొత్తం 5 గురు విద్యార్థులు పాల్గొనగా వారిలో 4 బంగారు పతకాలు, ఒక రజత పతకం సాధించినట్లు చెప్పారు. విజేతలను కరస్పాండెంట్ ఆండ్రూ గోమ్స్, ప్రిన్సిపాల్ ప్రశాంతి గోమ్స్, కోచ్ సుబ్బు, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది అభినందించారు. బంగారు పతకాలు సాధించిన నలుగురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

# అమ్రిత సాయిలో ఓటు నమోదు, డ్రగ్స్ వాడకంపై అవగాహనా






**కంచికచర్ల నవంబర్ 27 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఓటు నమోదు, డ్రగ్స్ వాడకం పై అవగాహనా కార్యక్రమాలు బుధవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ కె.రామమోహన్‌రావు తెలిపారు. కళాశాల ఎన్.యస్.యస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా నందిగామ ఆర్.డి.ఓ కె.బాల క్రిష్ణా, కంచికచర్ల ఎం.ఆర్.ఓ పి.జాహ్నవి హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు వినియోగించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఓటు హక్కు అనేది ఒక ప్రాథమిక హక్కు అని, స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి ఓటు కీలకం అని, ప్రజాస్వామ్యానికి ఓటు ఒక వజ్రాయుధం అని స్పష్టం చేశారు. దీనితో ఒక దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో ముఖ్య అతిథి కంచికచర్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ అశ్రఫున్నిస బేగం మాట్లాడుతూ ముఖ్యంగా యువత మానసిక బలహీనత వల్ల మాదక ద్రవ్యాలకు అలవాటు పడతారని, ఆ తరువాత ఇది ఒక వ్యసనంగా మారుతుందని ఉన్నారు. డ్రగ్ వాడటం వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, మన మైండ్ మన కంట్రోల్ ఉండదని పేర్కొన్నారు. డ్రగ్ వాడకం లేని సమాజాన్ని సాధించటంతో పాటు ప్రతి ఒక్కరికి డ్రగ్ వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియచేయటానికే ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇటువంటి మాదక ద్రవ్యాల బారిన పడకుండా చదువు పై దృష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్ శశిధర్ మాట్లాడుతూ యువతకు ఓటు చాలా కీలకం అని ప్రతి ఒక్కరు ఓటుకు నమోదు చేసుకోవటం తో పాటు, ఓటు హక్కుని వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకొని వారు ఉంటే సదస్సు లో వివరించిన విధంగా ఆన్ లైన్ లో అధికారిక వెబ్ సైట్ లో నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ పి చిరంజీవి, డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎం శ్రీదేవి, కళాశాల అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కృష్ణ విశ్వవిద్యాలయం, రసాయన శాస్త్ర విభాగంలో ఐఐటి ప్రొఫెసర్ చే అతిథి ఉపన్యాసం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం, రసాయన శాస్త్ర విభాగం పరిశోధన విద్యార్థి సాధిక్ అహ్మద్ మహమ్మద్ పి హెచ్ డి వైవ ఓస్ ఎగ్జామినేషన్ సందర్భంగా, ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా విచ్చేసిన ప్రఖ్యాతిగాంచిన ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ బి.బీరయ్య సి.ఎస్.ఐ.ఆర్ ల్యాబ్ రోటరీ ల లో భవిష్యత్తు, అనే అంశంపై ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలైటికల్ కెమిస్ట్రీ విద్యార్థిని విద్యార్థులకు అతిథ ఉపన్యాసం ఇచ్చారు. ఈ ఉపన్యాసంలో ప్రొఫెసర్ బీరయ్య మాట్లాడుతూ, ఎమ్మెస్సీ తర్వాత విద్యార్థులంతా తమ ఉన్నత విద్యా నిమిత్తం సి.ఎస్.ఐ.ఆర్, గేట్ వంటి అర్హత పరీక్షలు రాసి ప్రఖ్యాతి గాంచిన విద్యాసంస్థల్లో పరిశోధనలు చేయాలని ఆయా పరీక్షల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నేటి యువత వీలైనంత తొందరగా ఉద్యోగాలు సంపాదించాలి అన్న ఆత్రుతతో తమ విద్యను ఎమ్మెస్సీ తోనే ఆపివేస్తున్నారని అలా కాకుండా ఉన్నత విద్యలు అభ్యసించడం ద్వారా అత్యుత్తమ భవిష్యత్తును కలిగి ఉంటారని తన ప్రసంగంలో తెలియజేశారు. అలాగే గ్రీన్ కెమిస్ట్రీ యొక్క 12 నియమాలను ప్రస్తుత సమాజానికి అన్వయిస్తూ వివిధ ఉదాహరణలతో చాలా చక్కగా ఉపన్యసించారు. పరిశోధనలతోనే ఏ దేశ భవిష్యత్తు అయిన ఆధారపడి ఉంటుందని భారత దేశ బంగారు భవిష్యత్తుకు భారతదేశ పరిశోధనలు మూలమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర విభాగ విభాగాధిపతి డాక్టర్ డి రామ్ శేఖర్ రెడ్డి, విభాగ అధ్యాపక, అధ్యాపకేతర, రీసెర్చ్ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**రెడ్డిగూడెం: నవంబర్ 27, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండల పరిధిలో గల అన్నే రావు పేట గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024, అక్టోబర్ 26 నుంచి ప్రారంభమైనదని కార్యకర్తల సంక్షేమం చూసే మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలలో రికార్డు సృష్టించేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఐదు లక్షల ఇన్సూరెన్స్ తో పాటు మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇస్తారు. ఏదైనా యాక్సిడెంట్ జరిగి చనిపోతే, ఇన్సూరెన్స్ వస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన కోటేశ్వరావు,, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కార్తీక దామోదరునిగా దర్శనమిచ్చిన మల్లిఖార్జునుడు

### సహస్ర దీపోత్సవానికి భారీగా తరలివచ్చిన మహిళలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్:** పరమేశ్వరుడు మహా విష్ణు స్వరూపంగా కార్తీక దామోదరునిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. చేతులు శంఖు చక్రాలు, గోవింద నామాలతో, నెమలి పింఛముతో విశేష అలంకారంలో మల్లన్న స్వామి దివ్య మంగళ రూపం చూ సేందుకు రెండు కళ్ళు చాలటం లేదు. ఈరోజు మహావిష్ణువుకు ప్రీతికరమైన బహుళ ఏకాదశి కావడంతో హైదరాబాదు వాస్తవ్యులు ప్రముఖులు వాకాడ రామ్ కుమార్, అరుణ దంపతుల చేత సహస్ర దీపోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి దేవాలయం చుట్టూ మహిళలు దీపాలు వెలిగించి పండుగ వాతావరణం తీసుకొని వచ్చారు. ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా మహిళలు పెద్ద ఎత్తున ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమంలోను, సహస్ర దీపాలంకరణ సేవ (దీపోత్సవం) కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్వాకాడ రామ్ కుమార్, అరుణ దంపతులు తొలుత ఆకాశ దీపం ప్రజ్వలన చేశారు. అనంతరం తొలి దీపం వారి చేత ప్రజ్వలన చేశారు. దేవాలయం చుట్టూ దీప కాంతులతో దీపావళి వాతావరణం తలపించింది. రిటైర్డ్ పోలీస్ ఎస్.పి. గూడూరి సత్యనారాయణ మూర్తి, విశ్వ భారతి దంపతులు, ఏనుగుల కృష్ణా రెడ్డి, శ్రీదేవి దంపతులు, సింగర్ గాదిరాజు సుభాషిణి, మహిళలు పొమర్తి సౌజన్య, మైనేని సరిత, గుత్తికొండ లక్ష్మి టీచర్, పుష్ప, కుసుమ, నీలిమ, రాణీ, లక్ష్మి, శిరీష, సునీత, లక్ష్మీ శ్యామల, శ్రీయుతులు కొప్పిశెట్టి సూర్యనారాయణ, నరుకుర్తి సత్యనారాయణ, మహేష్, వాసుదేవాచార్యులు, లక్ష్మీ నరసింహ మూర్తి, శేషు బాల తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**రెడ్డిగూడెం, నవంబర్ 27, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మిట్ట గూడెం సెంటర్లో గల గాదె సుబ్బారెడ్డి కాంప్లెక్స్‌లో, ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి ఆర్థిక సహాయంతో అభ్యుదయ యువశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం స్థానిక ఎస్ డి ఏ పాస్టర్ దానియల్ ప్రార్ధనతో, ఉయ్యూరు. వెంకటేశ్వర రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో పాస్టర్ దానియల్ మాట్లాడుతూ.. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న చింతరాల వెంకటేశ్వరావుని అభినందించారు. ప్రతి ఒక్కరూ కంటిపట్ల జాగ్రత్త తీసుకోవాలని తెలిపినారు. ఈ శిబిరంలో వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవానికి నేను అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు. లక్ష్మి కుమారి, 104 మందికి కళ్ళు పరీక్షించి ఉచితంగా మందులు అందజేసినారు. శాస్త్ర చికిత్స నిమిత్తము 20 మందిని విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు. వెంకటేశ్వర్రావు,సిరి ఆప్టికల్స్ ప్రొప్రైటర్ సురేష్, దావీదు, బాలకృష్ణారెడ్డి సుకుమార్ రెడ్డి, ప్రణయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సీడాఫ్ ఆధ్వర్యంలో..

## మెగా జాబ్ మేళా...

**జగ్గయ్యపేట, నవంబర్ 27, మేజర్ న్యూస్:** పట్టణంలో ముక్త్యాల రోడ్ లో గల లైఫ్ సైన్స్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్, సీడాఫ్ ఆధ్వర్యంలోని ఈనెల 29న మెగా జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో మెడ్ ప్లస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అను రెండు కంపెనీలు వారు పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల ఉత్సాహవంతులైన నిరుద్యోగులు వాళ్ల రెజ్యూమ్ తో పాటు విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని ఈ జాబ్ మేళా కు హాజరు కావాలని వారు కోరారు. వివరాలకు 9014943757 ఈ నెంబర్ను, హెల్ప్‌లైన్‌కు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ 9988853335 నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

## బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిపించాలని దాఖలైన పిటిషన్ కొట్టివేత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్యాలెట్ పేపర్ల ద్వారా దేశంలో ఎన్నికలు జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కోర్టు మంగళవారం కొట్టివేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ పూర్తి వివరాలతో కూడిన ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మత ప్రచారకుడు డా.కె.ఏ. పాల్ దాఖలు చేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిన్ పి.బి.వరలెతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేసినట్టు వెల్లడించారు. వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ.వి.ఎం.టాంపరింగ్ కు గురవుతున్నాయని పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతున్న విషయాన్ని పిటిషనర్ డా. పాల్ ప్రస్తావించగా, జస్టిస్ విక్రమ్ నాథ్ ఈ విషయమై మాట్లాడుతూ "ఎన్నికల్లో తాము గెలిస్తే ఈ.వి.ఎం.లు టాంపరింగ్ కాలేదని, ఎన్నికల్లో ఓటమి పాలయితే టాంపరింగ్ జరిగిందని కొన్ని రాజకీయ పార్టీలు వ్యాఖ్యానించడం పరిపాటిగా మారిందని పేర్కొన్నట్లు తెలిపారు.

## బాలాజీ రైస్ మిల్ సందర్శించి, సేకరించిన ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రైతులు మిషన్లతో కోత కోయించడం వల్ల ఒకేసారి ఎక్కువ పరిమాణంలో ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని, మిల్లు కెపాసిటీ బట్టి ధాన్యం ప్రొక్యూర్ చేసినట్లు మిల్లర్ కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతానికి మిల్లు సామర్థ్యం బట్టి ధాన్యం చేరిందని, కష్టమ్ మిల్లింగ్ ప్రారంభించాక మరల ధాన్యం తీసుకోవడానికి వీలవుతుందని, మిల్లు బ్యాంకు గ్యారంటీ నిబంధనల అనుసరించి ధాన్యం సేకరిస్తామని మిల్లరు తెలిపారు. ఒకటి రెండు గ్రామాలకు ఒక్కొక్క మిల్ చొప్పున కేటాయించాలని, ఐదారు గ్రామాలు నుంచి ఒకే మిల్లుకు ధాన్యం తీసుకురావడం వల్ల మిల్లు మిల్లుల సామర్థ్యం మించి సమస్య ఏర్పడుతోందని, గ్రామాల వారి ధాన్యం దిగుబడి అంచనాలను బట్టి ఆ గ్రామానికి కేటాయించిన మిల్లు సామర్థ్యాన్ని బట్టి ధాన్యం పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు జిల్లాలో మిల్లుల సామర్థ్య పరిమితి దాటితే పరుగు జిల్లాల మిల్లులకు పంపుటకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ డి సృజన, డీఎస్ఓ వి పార్వతి, తాసిల్దారు, సంబంధిత రెవిన్యూ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఏకరాత్ర ప్రసన్నాంజనేయునికి అన్నాభిషేకం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామం లో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపురసుందరీ సమేత ఏకరాత్ర ప్రసన్న మల్లిఖార్జున స్వామి వారికి దేవస్థానం లో విశేషంగా అన్నాభిషేకం జరిగించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వాహన ప్రమాదాలతో గణనీయంగా పెరిగిన అసహజ మరణాలు





## ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన సదస్సు

**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో సేఫ్ 'ఇండియా' స్టార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ "వేగం కన్నా ప్రాణం మిన్నా" సహజమరణాల కన్నా వాహన ప్రమాదాల వలన అసహజ మరణాల శాతం భారతదేశంలో గణనీయంగా పెరిగిందన్నారు. కాబట్టి విద్యార్థులకి ట్రాఫిక్ ఎవేర్నెస్ కలిగిస్తే ఫ్యూచర్ భారత దేశం యాక్సిడెంట్ లేని భారతదేశంగా రూపొందించడమే మా శ్రీ చైతన్య మేనేజ్ మెంట్ రూపొందించిన కార్యక్రమమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.డి. ఆలీ, రోడ్ సేఫ్టీ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ త్రిమూర్తులు, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ.రావి గోపాల్ రావు, గవర్నమెంట్ డాక్టర్ రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ డి.తేజసాయి కిరణ్, హోండా సేఫ్టీ రైడ్ కోఆర్డినేటర్ ఎల్.ఫణి కుమార్, అసిస్టెంట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కె.వి.ఎన్.సుధాకర్ పాల్గొని ట్రాఫిక్ ఎడ్యుకేషన్, రోడ్ సిగ్నల్స్ క్రాసింగ్, జిబ్రాక్రాసింగ్, రోడ్డు నిబంధనలు మొద లైన అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు యమధర్మరాజు, చిత్రగుపుడు వేషదారణలు ధరించి డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిపుల్ డ్రైవింగ్, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం శ్రేయస్కరం కాదని తెలియజేస్తూ వేసిన స్కిట్, ట్రాఫిక్‌లో పాటించాల్సిన నియమాలను నృత్య రూపంలో ప్రదర్శించిన తీరు అలరించా యి. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం మురళి కృష్ణ, ఆర్.ఐ.జె. రాజేష్ బాబు, అకడమిక్ డిన్ కె.రాము, ఉపాధ్యాయులు పాల్గొని రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కలిగించారు.





# అన్నదాతకు దక్కని మద్దతు..

- ధాన్యం కొనుగోళ్లు పారదర్శకం కావాలి
- రైతుకు న్యాయం చేయాలి
- కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- మాజీ ఎమ్మెల్యే డి వై దాస్

**పామర్రు నవంబర్ 27 మేజర్ న్యూస్ :** ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అన్నదాతకు అందడం లేదని పామర్రు మాజీ ఎమ్మెల్యే డి వై దాస్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని ఆయన సూచించారు. రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యానికి మద్దతు ధర ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఆధర రైతుకు అందని ద్రాక్షగా ఉందన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ ఎ (బి పి టి, 1061 వగైరాతెలుపు) రకానికి క్వింటాలుకు 2,320 ఉండగా కామన్ రకానికి (ఎరుపు ముతకలు 1318, స్వర్ణ, 2077 వగైరా) 2300 రూపాయలుగా ఉందన్నారు. ఈ లెక్కన బస్తా ధాన్యానికి 1750 రూపాయలు అందాల్సి ఉండగా రైతుకు మాత్రం దళారులు ద్వారా బస్తాకు 1350 నుంచి 1400 రూపాయలు మాత్రమే దక్కుతున్నాయన్నారు. దీంతో రైతులు సగటున బస్తాకు 350 నుంచి 400 రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. కృష్ణా జిల్లాలో దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో ఈ ఖరీఫ్ లో రైతులు సార్వా పంట సాగు చేయగా ఎకరానికి సగటున 30 బస్తాలు దిగుబడులు వస్తున్నట్టు అంచనా వేశారన్నారు.ఈ కొనుగోళ్ల వల్ల రైతులు ఎకరానికి పదివేల నుంచి 12 వేల రూపాయలు నష్టపోతుండగా ఆ నష్టం దాదాపు 540 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పటికీ రైతులు మాత్రం వ్యాపారులు, మిల్లర్లకే తమ ధాన్యాన్ని తెగ నమ్ముకుంటున్నారన్నారు. రైతు సేవా కేంద్రంలో షరతులు ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగితే అప్పుడు మాత్రమే బస్తాకు





1750 రూపాయలు రైతులకు దక్కే అవకాశంవుందన్నారు. ఆ షరతులను భరించలేక రైతులు దళారులను ఆశ్రయిస్తున్నట్టు డివైదాస్ పేర్కొన్నారు. తేమ శాతం 17 ఉంటేనే రైతు భరోసా కేంద్రాల ద్వారాఈ మద్దతు ధర రైతుకు లభిస్తుందన్నారు. అందుకు అవకాశం లేకపోవడంతో రైతులకు మద్దతు ధర లభించడం లేదన్నారు. మిషన్ కోతలు అధికంగా జరగడంతో దాన్యంలో తేమ శాతం అధికంగానే ఉంటుందన్నారు. 20 శాతంకు మించిన తేమ ఉండటంతో రైతు సేవా కేంద్రాల్లో మద్దతు ధర లభించడం లేదన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి అమ్మకాలు చేపడితే అందుకు అవకాశం అలా జరగాలంటే కూలీల ద్వారా కోత కోసి కట్టేత వేసి కుప్ప నూర్పిడి చేస్తే ధాన్యం ఆరుదలకు వస్తుందని ఆ సమయంలో మద్దతు ధర దక్కుతుందన్నారు. కాని ఇందుకు అయ్యే ఖర్చులు తడిసి మోపెడవడంతో రైతులు మిషన్ కోతకే మొగ్గు చూపుతున్నారన్నారు. మిషన్ కోతకు గంటకు మూడు వేల రూపాయలు ఖర్చు అవుతుండగా ఆ గంటలో ఎకరం హార్వెస్టింగ్ పూర్తవుతుందని అదే కూలీల ద్వారా అయితే కోత కట్టేతకు 12 నుంచి 15 వేల రూపాయలు ఖర్చు అవ్వడంతో రైతులు అటువైపు చూడడానికే భయపడుతున్నారన్నారు. దీంతో రైతులు మిషన్ కోతకు మొగ్గు చూపుతూ అయిన కాడికి తమ ధాన్యాన్ని అమ్ముకుంటున్నారన్నారు. ఈ అవకాశాన్ని వ్యాపారులు, మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారనే అభిప్రాయం రైతాంగం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మొత్తంగా ఈ కొనుగోళ్ల వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని దీనిపై ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉందన్నారు. గతంలో మాదిరి కాకుండా రైతు తనకు ఇష్టం వచ్చిన చోట ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం కల్పించడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నా మద్దతు ధర లభించకపోవడంతో ఆరుగాలం పడ్డ కష్టం వృథా అవుతోందనే ఆవేదనకు గురవుతున్నారన్నారు. తేమశాతంలో కొంత సడలింపులు చేపట్టి మిల్లర్లకు తగిన ఆదేశాలు జారీ చేసి రైతులకు మద్దతు ధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డి వై దాసు కోరారు.



## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలో కుదరవల్లి ఎం.పి.యూ.పి. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై నందివాడ ఎస్.ఐ కె శ్రీనివాసరావు బుధవారం బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఆడపిల్లల పట్ల గౌరవంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆడపిల్లలకు ప్రతి విషయాన్ని మీ తల్లిదండ్రులకి తెలియజేయాలన్నారు. మైనర్ వివాహాలు జరిపినా, జరిపించడానికి ప్రయత్నం చేసినా సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ గురించి, కాల్ (112,1930)గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. ఆకతాయిలు అల్లరి మూకలు ఎవరినైనా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థి విద్యార్థులను ఆయన కోరారు.

## అయ్యప్పస్వామి ఇరుముడి సందర్భంగా అన్న ప్రసాద వితరణ



**గన్నవరం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** గన్నవరం గ్రామంలో గణపతి సుబ్రహ్మణ్య సహిత కనకదుర్గ దేవి ఆలయంలో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భవానీలు, అయ్యప్ప భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఎంతో నియమ నిష్ఠలతో అయ్యప్పస్వామిని ఆరాధిస్తున్న స్వామి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించడం తమకు సంతోషంగా ఉందని ఇరుముడి కట్టించుకున్న అయ్యప్ప స్వాములు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో నరేష్



**పామర్రు నవంబర్ 27 మేజర్ న్యూస్:** తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామంలో మండల జనసేన నాయకులు మక్కిన శివ సుబ్రహ్మణ్యం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు దీక్షా యాత్ర శుభప్రదం కావాలని నరేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999